క్లుప్తంగా

సెమీ క్రిస్మస్ వేడుకలు



మంగళగిరి: నియోజకవర్గంలోని దుగ్గిరాల మార్కెట్ యార్డులో గురువారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. జడ్పీటీసీ దాసరి అరుణ, ఎంపీపీ దానబోయిన స్వరూపవాణిలు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజీ, పార్టీ నాయకులు షేక్ సుభాని, దానబోయిన వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు, దాసరి వీరయ్య, వున్నం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

హరే కృష్ణ భక్తులకు ఆహ్వానం



లబ్బీపేట(విజయవాడతూర్పు): అత్యంత వైభవోపేతంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు మొట్టమొదటిసారి గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కొలనుకొండలోని హరే కృష్ణ గోకుల క్షేత్రంలో నిర్వహించనున్నట్లు ఆ క్షేత్రం నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించనున్న ఈ ఉత్సవాలలో భాగంగా భగవంతుని నివాసమైన వైకుంఠం ద్వారాలు తెరవబడతాయని పేర్కొన్నారు. నమ్మాళ్వార్ వైష్ణవ సంప్రదాయంలో లక్ష్మీదేవి నుంచి వచ్చిన గురు-శిష్య పరంపరలో ఒక గొప్ప భక్తుడు. ఈ రోజున భగవంతుని వద్దకు తిరిగి వెళ్లాడని, ఆ సంఘటనను గుర్తు చేసుకోవడానికి అన్ని విష్ణు దేవాలయాలల్లో ఈ రోజున సంవత్సరానికి ఒకసారి ప్రత్యేకించి వైకుంఠ ఉత్తర ద్వారం తెరవబడుతుందని తెలిపారు. ఆ రోజున ఎవరైనా ఈ ఉత్తర ద్వారం లోకి ప్రవేశించినంతనే ఆధ్యాత్మిక నిలయమైన వైకుంఠాన్ని పొందవచ్చని నమ్ముతారని తెలిపారు. ఆ రోజున ఉత్తర ద్వార దర్శనం, స్వామివారికి లక్ష అర్చన, సాయంత్రం కల్యాణోత్సవం నిర్వహించనున్నామన్నారు. భక్తులందరూ ఈ ఉత్సవంలో పాల్గొని శ్రీ వారి విశేష లడ్డూ ప్రసాదం స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

తెనాలిటౌన్: మిచాంగ్ తుపాను ప్రభావంతో వరి పంటసాగు చేస్తూ నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కొలకలూరులో సచివాలయ సెక్రటరీకి గురువారం వినతి పత్రం అందజేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.25వేలు చెల్లించాలని, ప్రభుత్వం నిబంధనలు సడలింపు చేయాలని కోరారు. కౌలు రైతులు బొద్దులూరి సుబ్బారావు, గుంపెన శివశంకర్, తులాబంధుల శ్రీనివాసరావు, కె.గోగారిన్, కడియాల కృష్ణారావు, కె.రవి, నాగరాజు, శ్రీహరి పాల్గొన్నారు.

24న ఆధునిక జీవన శైలిపై సదస్సు

తెనాలి: 'ఆధునిక జీవన శైలి విధానాలు - గుండెపై దుష్ప్రభావాలు' అనే అంశంపై వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 24న ప్రత్యేక ఉపన్యాసం ఏర్పాటు చేశారు. స్థానిక కవిరాజ పార్కులో సాయంత్రం 5.30 గంటలకు జరిగే సమావేశంలో గుంటూరుకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కారుమూరి శ్రీనివాసరెడ్డి ఈ అంశంపై ప్రసంగిస్తారని క్లబ్ అధ్యక్షుడు గుత్తా వెంకటరత్నం, కార్యదర్శి కడియాల రవిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి స్వస్థలం తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర. గుంటూరు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్, ఎండీ చేశాక, డీఎం (కార్డియాలజీ)లో విశాఖ కేజీహెచ్‌లో, హైదరాబాద్ నిమ్స్‌లో శిక్షణ పొందారు.

మురుగుశుద్ధి వాహనాల పంపిణీ



తెనాలి: ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహకారాన్ని మెరుగైన జీవనోపాధికి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూలు కులాల ఆర్థిక సంస్థ సహకారంతో స్వచ్ఛత ఉద్యమ యోజన పథకం కింద సఫాయి కర్మచారీలకు ప్రభుత్వం సబ్సిడీతో మంజూరు చేసిన మురుగు శుద్ధి వాహనాలను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే శివకుమార్ లబ్ధిదారులకు అందజేసి, వాహనాలను ప్రారంభించారు. మున్సిపల్ వాహన షెడ్డులో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కౌన్సిలరు వీర్లపాటి విజయలక్ష్మి, లబ్ధిదారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జన హృదయ నేత.. సంక్షేమ ప్రదాత

- ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- వాడవాడలా అంబరాన్నంటిన సంబరాలు
- పలు చోట్ల సామాజిక సేవా కార్యక్రమాలు



తాడేపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గంజి చిరంజీవి, దొంతిరెడ్డి వేమారెడ్డి



కుంచనపల్లిలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు, పాల్గొన్న పార్టీ నాయకులు



దుగ్గిరాలలో కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ మేకతోటి అరుణ, ఎంపీపీ స్వరూపావాణి



మంగళగిరిలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు, గంజి చిరంజీవి తదితరులు



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్ష, కార్యదర్శులు

మంగళగిరి: సంక్షేమ పథకాల ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల మనస్సును గెలిచి, చరిత్ర సృష్టించిన నాయకుడు అని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవిలు కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం నగరంలో పలు చోట్ల పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత చిరంజీవి నివాసం వద్ద కేక్ కట్ చేసిన అనంతరం గౌతమబుద్ధారోడ్డులోని వైఎస్సార్ విగ్రహం సెంటర్‌లో 51 కేజీల కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులతో నగరంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల జీవితాలలో వెలుగులు నింపితే ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల జీవనప్రమాణాలను పెంచేలా పథకాల రూపేణా నేరుగా మహిళల ఖాతాలకు నగదు అందజేసి ప్రజల మనస్సును చూరగొన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, మునగాల మల్లేశ్వరరావు, దామర్ల కుబేరస్వామి, ఎండీ ఫిరోజ్, తోట శ్రీనివాసరావు, సామియేలు, గుండా మధు, మాలిక్‌బాబు, చింకా మహేష్, రాజ్యలక్ష్మి, కొల్లి శేషిరెడ్డి, షేక్ గౌస్, గుండాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి: తాడేపల్లి పట్టణ పరిధిలో ముగ్గురోడ్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొని కేక్ కట్ చేశారు. బుర్ర ముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, ఈదుల ముడి డేవిడ్ రాజు, ముదిగొండ ప్రకాష్, ధారా నాని, బోయినపల్లి రాజు, సింహాద్రి గోపి, జోషి, కైలా నాని. బుదల రవి. ముగ్గు రోడ్ యూత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగనన్న పుట్టినరోజు ప్రజలందరి పండుగ..

రాష్ట్రంలో విపక్ష పార్టీలు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా జగనన్న ప్రజాబలం ముందు వారికి ఓటమి తప్పదని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంజి చిరంజీవి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్ నగర అధ్యక్షుడి కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు దొంతి రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజును పండుగలా జరుపుకొంటున్నారన్నారు. రాష్ట్రంలో పేదలందరూ ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో జగనన్న నవరత్న పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మరోసారి రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో..

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు జిల్లా దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు నూర్‌బాషా అల్లాబాషా, ఉపాధ్యక్షుడు బొక్క ఆగస్టీన్, జనరల్ సెక్రటరీ వేమూరి వందనం, సీనియర్ నాయకులు వనమా బాబురావు, బండారు దుర్గారావు, బళ్లారి జోసఫ్, హరికృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో...

నగర పరిధిలోని కుంచనపల్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాటిబండ్ల కృష్ణమూర్తి, మిరియాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో...

నియోజకవర్గంలో దుగ్గిరాలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ మేకతోటి అరుణ, ఎంపీపీ దానబోయిన స్వరూపవాణిలు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజి, వడ్డేశ్వరపు రజనీకాంత్, దానబోయిన వెంకటేశ్వరరావు, శృంగారపాటి రత్నం, షేక్ సుభాని, నలగొర్ల నాగేశ్వరరావు, పిల్లి ధర్మరత్నం, షేక్ నాగూర్, యేమినేని రవి, జమ్ముల లోకేష్, ఏమినేని ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

మరో 30ఏళ్లు జగనన్నే ముఖ్యమంత్రి

ఎమ్మెల్యే, తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి మేకతోటి సుచరిత

తాడికొండ: ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరో 30 ఏళ్లు సీఎంగా రాష్ట్రాన్ని పాలించడం ఖాయమని మాజీ మంత్రి, పత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గుంటూరులోని తన కార్యాలయంలో పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ఆమె కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాలకు కులం, మతం, ప్రాంతం, పార్టీ భేదం లేకుండా సీఎం జగన్ పాలన అందిస్తున్నారని ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చి హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన జగనన్న పాలన ఆల్‌టైమ్ రికార్డుగా దేశంలోనే నిలిచిపోతుందన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు మధ్యవర్తులతో ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లడం ఒక్క ఏపీలోనే జరుగుతుందని, అందుకే రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని పలు రాష్ట్రాలు పథకాలను అమలు చేసేందుకు ముందుకెళుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పోర్టు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్ 4 మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఎంపీ నందిగం సురేష్ ఆధ్వర్యంలో..

తుళ్ళూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో ఎంపీ నందిగం సురేష్ నివాసంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, విద్య, వైద్యం చేరువ చేసేందుకు అన్నివిధాలా పాటుపడుతున్న జగనన్న ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా ప్రజల ఆశీర్వాదాలు మెండుగా ఉన్నాయన్నారు. జగనన్న సీఎంగా గెలిచిన తరువాత ప్రవేశపెట్టి సంక్షేమ పథకాల పేదల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయాయని ఆయన మరో 50 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

వాడవాడలా ఘనంగా వేడుకలు..



తాడికొండలో అన్నదానంలో పాల్గొన్న యార్డు చైర్మన్, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు

తాడికొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు తాడికొండ, తుళ్లూరు మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో కేక్ కట్‌చేసి, సంబరాలు నిర్వహించిన అనంతరం అన్నదానం, వస్త్రదానం కార్యక్రమాలు నిర్వహించారు. తాడికొండ షిర్డీసాయి బాబా ఆలయం, జన్మదిన వేడుకలలో మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, జడ్పీటీసీ గుడిమెట్ల జ్యోతి, సర్పంచ్ తోకల సరోజిని, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. గ్రామ అధ్యక్షుడు షేక్ జుబేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ షేక్ నగీనా, మాజీ చైర్మన్ వంగా పోలారెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మల రామస్వామిరెడ్డి, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, తుమ్మల తిరుపతి రెడ్డి, రజక సంఘం నాయకులు కలుగూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

- బస్టాండ్ కూడలిలో నిర్వహించిన వేడుకలలో సర్పంచ్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, సర్పంచి తోకల సరోజిని తదితరులు పాల్గొని కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. సొసైటీ చైర్మన్ షేక్ నగీనా, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మల రామస్వామిరెడ్డి, తోకల నరసింహారావు, బెజ్జం సాయిప్రసాద్, తుమ్మల తిరుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- తుళ్లూరు మండలం వెంకటపాలెం, మందడం, తాళ్లాయపాలెం గ్రామాల్లో నిర్వహించిన వేడుకలలో మాజీ మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఆలూరి శ్రీనివాసరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు అన్నూరి జక్రయ్య, కొప్పుల శేషగిరిరావు, శృంగారపాటి సందీప్, రమణారెడ్డి, చలివేంద్ర సురేష్, ఐనవోలు సుధీర్, బత్తుల కిషోర్, మాదల మహేంద్ర, నాయుడు నాగేశ్వరరావు, బండి ప్రసాద్, పలు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామంలో నిర్వహించిన వేడుకలలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రా వెంకట శివారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చుండు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యలో డిజిటల్ విప్లవం

విద్యార్థులకు ట్యాబుల పంపిణీలో ఎమ్మెల్యే శివకుమార్



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులను ప్రపంచస్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యలో డిజిటల్ విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. స్థానిక చెంచుపేటలోని కోగంటి శివయ్య మున్సిపల్ హై స్కూలులో గురువారం 8వ తరగతి విద్యార్థులకు 2వ విడత ట్యాబ్‌లను ఎమ్మెల్యే శివకుమార్ పంపిణీ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఒక మేనమామలా సీఎం వైఎస్ జగన్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. పేద, మధ్యతరగతి అత్యున్నతమైన డిజిటల్ విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కాగా, ఒకే ఒక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ.. మీ జగన్ మామ ఇచ్చిన ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులను కోరారు. ఎంఈఓ డాక్టర్ మేకల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెనాలి మండలంలో 551, అర్బన్‌లో 871 చొప్పున మొత్తం 1,422 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు మంజూరైనట్లు చెప్పారు. వార్డు కౌన్సిలరు గోగిరెడ్డి మానసారెడ్డి, ఎంఈవో-2 జయంత్‌బాబు, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్లు ఆర్.జ్యోత్స్న, రావి ప్రశాంతి, ప్రధానోపాధ్యాయుడు కె.రాజారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లస్టర్-2 అధ్యక్షుడు షేక్ దుబాయ్‌బాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్



తెనాలిరూరల్: గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రూరల్ సీఐ కె. శ్రీనివాసరెడ్డి వివరాలు వెల్లడించారు. తెనాలి మండలం ఖాజీపేట గ్రామం వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండా.. నంది వెలుగుకు చెందిన తన్నీరు అనిల్ కుమార్ అనుమానాస్పదంగా కనబడడంతో అతన్ని తనిఖీ చేశారు. అతని వద్ద 745 గ్రాముల గంజాయి లభించింది. అదుపులోకి తీసుకుని విచారించగా విశాఖపట్నం సమీపంలోని పాడేరు నుంచి గంజాయి తీసుకువచ్చి తెనాలి పరిసర ప్రాంతాలు, దుగ్గిరాలలో విక్రయిస్తున్నట్లు తెలిపాడు. నిందితుడిని అరెస్ట్ చేసి, కోర్టులో గురువారం హాజరుపరిచారు. కాగా అనిల్‌కుమార్‌తో కలసి పాడేరు వెళ్లి గంజాయి తీసుకువచ్చిన వారిని, ఇతని వద్ద కొనుగోలు చేసిన వారితో పటు పాడేరులో విక్రయించిన వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందని సీఐ తెలిపారు.

పలు సమస్యల పరిష్కారానికి కృత్రిమ మేథ ఉపయుక్తం

పీసీజీ గ్లోబల్ వ్యవస్థాపకులు, నావిగేటింగ్ ది ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ సీఈఓ శ్రీ పెరుంబదూర్ స్వామి



పెరంబదూర్ స్వామిని సత్కరిస్తున్న వైవీ ఆంజనేయులు, ప్రిన్సిపాల్, సిబ్బంది

మోతడక(తాడికొండ): రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పలు సమస్యల పరిష్కారానికి కృత్రిమ మేథ ఎంతగానో ఉపయోగపడుతుందని పీసీబీ గ్లోబల్ వ్యవస్థాపకుడు, నావిగేటింగ్ ది ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సీఈఓ శ్రీ పెరుంబదూర్ స్వామి అన్నారు. తాడికొండ మండలం మోతడక గ్రామంలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో కృత్రిమ మేథపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేథ టెక్నాలజీ నేడు పరిశ్రమలలో ముఖ్యభాగంగా మారిందని, కంప్యూటర్ సైన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ఆరోగ్యం, వ్యవసాయం, మొదలైన కార్యకలాపాల పరిశోధనలలో అనేక సవాళ్లు, సమస్యలు పరిష్కరించడంలో సహాయ పడుతుందన్నారు. రేపటి ప్రపంచంలో విద్యార్థులు అందరూ కృత్రిమ మేథ పరిశోధనలలో పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు తమ విజయాలను పొందడానికి కమ్యూనికేషన్, పరస్పర సహకారం, పట్టుదల, ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అతిథిని చలపతి విద్యా సంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయలు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కిరణ్ కుమార్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగ శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య రంగానికి గణితం ఆవశ్యకత ఉంది

- గణిత విభాగం అంతర్జాతీయ సదస్సు ప్రారంభం
- కేఎల్‌యూ చాన్సలర్ డాక్టర్ కేఎస్ జగన్నాథరావు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ రైజ్ అహ్మద్, డాక్టర్ జగన్నాథరావు

మంగళగిరి: వైద్య రంగానికి గణితం ఆవశ్యకత ఉందని కేఎల్ వర్సిటీ చాన్సలర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాథరావు అన్నారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ గణిత విభాగం ఆధ్వర్యంలో 3వ అంతర్జాతీయ సదస్సును గురువారం ఘనంగా ప్రారంభించారు. అలీఘడ్ యూనివర్సిటీ నుంచి గణిత విభాగ ఆచార్యులు డాక్టర్ రైజ్ అహ్మద్, వర్సిటీ చాన్సలర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాథరావులు సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అలీఘడ్ యూనివర్సిటీ గణిత విభాగ ఆచార్యులు డాక్టర్ రైజ్ అహ్మద్ మాట్లాడుతూ తాను రూపొందించిన గణిత పరిశోధనా పత్రం గురించి వివరించారు. మలేషియా యూసీఎస్ఐ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ కె.రత్నవేలు ఆన్‌లైన్ ద్వారా పరిశోధనా పత్రాలు, వాటి విలువలను లెక్కించే విధానాలతో పాటు ఇతర దేశాల ప్రచురణ పత్రాల శాతాన్ని, వాటి ప్రాముఖ్యతను వివరించారు. గణిత విభాగాధిపతి డాక్టర్ బి.వి.అప్పారావు మాట్లాడుతూ సదస్సు ఉద్దేశ్యాన్ని ప్రస్తుతం జరుగుతున్న గణిత పరిశోధనలు వాటి ప్రాముఖ్యత, ఇతర విభాగాలతో గణితాన్ని అనుసంధానం చేయడం గురించి వివరించారు. ప్రపంచస్థాయిలో ఆర్థికపరమైన సవాళ్లను అధిగమించడం కోసం గణిత శాస్త్రంలో నిపుణులైన మేధావులు, గణిత విభాగ పరిశోధకులు వారు రూపొందించిన పరిశోధనా పత్రాలను ప్రదర్శించారు. ఇతర దేశాలకు చెందిన పలువురు గణిత పరిశోధకులు ఆన్‌లైన్ ద్వారా తమ పరిశోధనా పత్రాలను ప్రచురించారు. మూడు రోజులపాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సుకు డాక్టర్ ఎన్.రమేష్‌బాబు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. సదస్సుకు ప్రపంచ దేశాల నుంచి గణత మేధావులు, నిపుణులు, అధ్యాపకులు, పరిశోధనా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొదటి రోజు కార్యక్రమాన్ని జయప్రదం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎ.వి.ఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎఫ్ఈడీ డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్, ఎంహెచ్ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రమణ్యం, ఎఫ్ఈడీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.శివగంగప్రసాద్, గణిత, ఇతర విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

ధాన్యం బస్తాల చోరీ

తెనాలిరూరల్: కల్లాల్లో ఉంచిన ధాన్యం బస్తాలను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. నేలపాడు పంచాయతీ పరిధిలో కల్లాల్లో ధాన్యం బస్తాలు ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే 45 బస్తాలను ట్రాక్టర్‌లో తీసుకెళ్లారు. ధాన్యం బస్తాలు అపహరణకు గురైనట్లు గురువారం తెల్లవారుజామున గుర్తించిన రైతు శంకరరావు పోలీసులను ఆశ్రయించారు.

పట్టపగలు ఇంటిలో చోరీ

6 సవర్ల బంగారం, రూ. 1.50 లక్షల నగదు అపహరణ

తెనాలిరూరల్: తెనాలిలో పట్టపగలు చోరీ జరిగింది. ఇంటికి తాళం వేసి గంటన్నర సమయంలో తిరిగి వచ్చే సరికి బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురైనట్లు బాధితులు వాపోయారు. సేకరించిన వివరాల మేరకు.. పట్టణ బాలాజీరావుపేటకు చెందిన ఎం. గాంధీ కుటుంబం గురువారం మధ్యాహ్నం నాజరుపేటలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లింది. సుమారు 12.30 గంటలకు ఇంటికి తాళం వేసి మధ్యాహ్నం రెండు గంటలకు తిరిగి వచ్చారు. ఈ లోగా తాళం పగులగొట్టి ప్రవేశించిన దుండగులు ఇంట్లో ఉంచిన బంగారు ఆభరణాలు, నగదు అపహరించుకెళ్లారు. బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. రాత్రికి గుంటూరు నుంచి వచ్చిన క్లూస్ టీం ఆధారాలను సేకరించింది. త్రీ టౌన్‌పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. సుమారు ఆరు సవర్ల బంగారు ఆభరణాలు, రూ. 1.50 లక్షల నగదు అపహరణకు గురైందని బాధిత కటుంబం పోలీసులకు తెలిపింది.

తుపాను బాధితులకు ఆర్థిక సాయం

తెనాలి: మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజీ ఆవరణలో గురువారం ఇటీవల మిచాంగ్ తుపాను కారణంగా ఆర్థికంగా నష్టపోయిన ముగ్గురికి రూ.12 వేల ఆర్థికసాయం అందజేశారు. మల్లేపెద్ది అచ్యుతరావు, శాఖమూరి వెంగయ్య, బండ్లమూడి మోహనరావుకు రూ.4 వేల చొప్పున నగదును పంపిణీ చేశారు. ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ కూరపాటి కల్యాణి, డీవీ సోమయ్యశాస్త్రి, పాపోలు వెంకటేశ్వరరావు, కె.చంద్రమౌళి, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

డైరీలు, పెన్నులు పంపిణీ

తెనాలిఅర్బన్: ఐతా నగర్‌లోని ఎస్ఎస్ఎస్ఎం స్కూల్‌లో ఎస్ఏ-1 పరీక్షల్లో ప్రతిభ చాటిన 14 మంది విద్యార్థులకు సాయిమాధవి సహకారంతో 2024వ సంవత్సరం డైరీని, పెన్నులను గురువారం పంపిణీ చేశారు. హెచ్ఎం రాజకిషోర్ మాట్లాడుతూ చదువులో విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు సాయిమాధవి, బెల్లంకొండ వెంకట్, సాయిబాబా భక్తులు శాంత, శర్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

Enrolment Number: 1370/1987